

స్వామివారి దర్శనం కోసం క్యూలో భక్తులు

## అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే భక్తులు నూతన పుష్కరిణిలో స్నానాలు చేసి, స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయ ఈవో టంకశాల వెంకటేశం రద్దీని గమనిస్తూ క్యూలైన్లను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆంజనేయస్వామితో పాటూ లక్ష్మి అమ్మవారు, వెంకటేశ్వరస్వామి, అనుబంధ ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ, సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మారెడ్డి, సంపత్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

**- మల్యాల, డిశంబర్ 2**

# నరసింహా.. నమోనమ:



పెద్దపల్లి కమాన్ : శ్రీలక్ష్మీనర్సింహాస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

- **కనులపండువగా దేవునిపల్లి నృసింహుడి రథోత్సవం**
- **హాజరైన అశేషభక్త జనం**

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 2: దేవునిపల్లి శ్రీలక్ష్మీనర్సింహాస్వామి రథోత్సవం శనివారం కన్నుల పండువలా జరిగింది. ఏటా కార్తీకమాసంలో జరిగే జాతర మహోత్సవంలో భాగంగా రథోత్సవం నిర్వహించగా, అశేష భక్తజనం హాజరై స్వామి వా రికి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లాతో పాటు మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల తదితర జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. అలాగే ఆలయంలోని స్వామిని క్యూలైన్‌లో వెళ్లి పూజలు చేశారు. గుట్టపైన కొలువైన లక్ష్మీనర్సింహాస్వామిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, సర్పంచులు కారె శారద శ్రీనివాస్, రావిశెట్టి కిషన్, ఎంపీటీసీ పం దిళ్ల లక్ష్మణ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ముద్దసాని శంకర్, ఉపసర్పంచ్ తలారి స్వప్న సాగర్, ధర్మకర్తలు పోతరాజుల అంబికాదేవి, బొడ్డుపల్లి తిరుపతి, పోరండ్ల పరమేశ్వర్లు, సుజాత ఉన్నారు.

## అమ్మవారికి వెండిచీర



వెండిచీర అలంకరణతో అమ్మవారు

జ్యోతినగర్, డిసెంబర్ 2: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అండాళ్ అమ్మవారికి సహస్రనామ కమిటీ సభ్యులు వెండి చీరను బహూకరించారు. ఈ సంద ర్భంగా అర్చకులు మహా సుదర్శన హోమం, రాత్రి తులసీ దామోదర కల్యాణం చేశారు. ఇక్కడ అర్చకులు వానమా మలై రామచార్యులు, భరద్వాజ్, శ్రావణ్‌కుమార్ చార్యులు, అభిరామాచార్యులు ఉన్నారు.




ఓదెల: 2016లో భూమిలో కురుకుపోయి ఉన్న బాయి




ఓదెల: అబ్బి డిపల్లెలో రంగుల బొమ్మలతో ముస్తాబు చేసిన సర్కారు బాయి

## ఆ'పాత' జ్ఞాపకం

- **కొలనూర్‌లో పురాతన సర్కారు బావికి కొత్త రూపు**

ఓదెల, డిసెంబర్ 2: ఒకప్పుడు పల్లెల్లో సర్కార్ బాయి (ధర్మబాయి)లే ప్రజల దాహం తీర్చేవి. వీళ్లు వాళ్లు అనే బేధం లేకుండా అంద రూ బావి వద్దకు వెళ్లి నీరుతెచ్చుకునేది. ఇంకా ఊళ్లో ఏ ఇంట్లో పెండ్లి జరిగినా కురాళ్లు పట్టేందుకు ఈ బావుల వద్దకు వచ్చే నీరు తీసుకెళ్లేది. కానీ తెలంగాణ సర్కారు రావడం, మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నల్లా కలెక్షన్ ఇవ్వడంతో అసలు ఈ బావులే కనుమరుగైపోయాయి. అయితే ఓదెల మండలం అబ్బిడిపల్లెలో సర్కార్ బాయి మాత్రం ఆ ఊరికి ఆదరువుగా మారింది. మిషన్ భగీరథ రాకతో ఈ ఊళ్లోనూ బావి మూలకుపడే స్థితికిరాగా, ఆ ఊరి సర్పంచ్ ఒజ్జె కోమలత-శ్రీనివాస్ బావి అవసరాన్ని గుర్తించారు. పునరుద్ధరించారు. బావి చుట్టూ గాజులు వేయించి మరమ్మతులు చేయించారు. అంతేకా దు కూరాళ్లు పట్టే మహిళల చిత్రాలు బావి గోడలపై వేయించి, తెలంగాణ సంస్కృతి ఉట్టి పడే లా అందంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు ఆ ఊరిలో ఎవరి ఇంటా పెండ్లి జరిగిన ప్రజలు ఇక్కడికి వచ్చి కూరాళ్లు పట్టుకోవడం కనిపిస్తున్నది. అబ్బిడిపల్లె గ్రామానికే ప్రధాన ఆకర్శణగా ఈ బావి నిలుస్తుంది.

# హుజూరాబాద్‌లో గెలుపు మనదే



నాయకులతో మాట్లాడుతున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

- **కష్టపడిన వారికి గుర్తింపు**
- **కొందరు సొంత పార్టీ వారే వ్యతిరేకంగా పనిచేశారు**
- **బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్2: 'హుజూరాబాద్ నియోజకవర్గంలో నా గెలుపు కోసం కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు. వారికి సరైన గుర్తింపు ఉంటుంది. ఇక్కడ బీఆర్ఎస్ విజయం. కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం కావడం ఖాయమని' బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హుజూరాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం నాయకులు, కార్యకర్తలు కలువగా వారితో మాట్లాడారు. హుజూరాబాద్‌లో విజయం సాధించిన పార్టీనే మొదటి నుంచి రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నదని, ఈ సారి కూడా అదే పునరావృతమవుతుందని చెప్పారు. అనుకోని పరిస్థితుల్లో హంగ్ వచ్చినా ప్రభుత్వం మనదేనని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన అభివృద్ధి పనులు, పరిచయాలతో బీఆర్ఎస్‌కు పరోక్షంగా దోహదపడిందని, వివిధ కుల సంఘాలు, వివిధ యూనియన్లు ఈ ఎన్నికల్లో తనకు పూర్తిగా సహకరించాయని చెప్పారు. అయితే కొందరు సొంత పార్టీ వారే పరోక్షంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పని చేశారని, ఆధారాలు తనవద్ద ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు శక్తికి మించి పనిచేశారని, వందశాతం గెలుస్తామని చెప్పారు.

## చలిపూట.. వాకింగ్ బాట

ఓదెల, డిసెంబర్ 2: నడక నవజీవనాన్ని కలిగిస్తుంది. రోజుకు అరగంట వాకింగ్ చేసే వారికి చాలా వరకు రోగాలు దరిచేరవని అధ్యయనాలు చెబుతుండగా, ఇటీవలి కాలంలో వాకింగ్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. శనివారం కొలనూర్‌లో తెల్లవారుజామున మంచు కురుస్తున్న వేళ పలువురు వాకింగ్ చేస్తూ కనిపించగా, నమస్తే క్లిక్ మనిపించింది.



ఓదెల: కొలనూర్‌లో తెల్లవారుజామున నడుస్తున్న చిన్నారులు

## కోరుట్ల నుంచి శబరిమలకు ఆర్టీసీ బస్సు

కోరుట్ల, డిసెంబర్ 2: కోరుట్ల పట్టణం నుంచి శబరిమల వెళ్లే అయ్యప్ప స్వామి భక్తుల కోసం ఆర్టీసీ ఆధ్వర్యంలో టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నదని, కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురి శనివారం తెలిపారు. కోరుట్ల పట్టణానికి చెందిన అయ్యప్ప గురుస్వాములు ఆడెపు శంకర్, రాచకొండ శ్రీనివాస్‌లకు ఆర్టీసీ సేవల గురించి వివరించగా, 36 సీట్ల కెపాసిటీ ఉ న్న సూపర్ లగ్జరీ సర్వీసును బుక్ చేసుకున్నార ని చెప్పారు. సురక్షితమైన ప్రయాణం కోసం అయ్య ప్ప దీక్షాపరులు ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకొని సంస్థ అభివృద్ధికి సహకరించాలని డీఎం కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జీపీ సింగ్ నాయక్, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేశ్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు బుకింగ్ పత్రాలు అందిస్తున్న డీఎం విజయ మాధురి